# 3

# యేసును గూర్చి క్రైస్తవులేమని నమ్ముచున్నారు

క్రైస్తవులు "ఖచ్చితంగా నమ్ముచున్న దేమిటి" (లూకా 1:1; KJV)? మన హృదయమంతటితో నమ్మవలసిందేమిటి? ఇప్పుడు చదవబోవుతున్న పాఠ్య సరళి సత్యాలపై దృష్టిసారిస్తుంది అనగా క్రైస్తవులు ప్రగాఢంగా దేన్ని నమ్ముచున్నారో అన్న విషయం గురించి.

మనం దేవున్నెలా నమ్ముతామో, అలాగే *క్రైస్తవులు యేసు దేవుని కుమారుడని నమ్ముతారు.* ఈ నమ్మకమే క్రైస్తవులను మానవకోటి అంతటి నుండి వేరుచేస్తుంది.

క్రీస్తును గురించి మనం నమ్మేదేమిటి? కొందరు అయన చాలా మంచి వ్యక్తి అని నమ్ముతారు, బహుశా ఒక ప్రవక్త అని లేదా ఒక స్వచ్ఛంద సేవకుడని ఒక రబ్బీ లేక బోధకుడు అని నమ్ముతారు. మనమేమి నమ్ముచున్నాము? బైబిలు ఏమని చెబుతుందో దాన్ని మాత్రమే మనం నమ్మచున్నామా – యేసు క్రీస్తును గూర్చి బైబిలు ఏమిచెబుతుందో పరీక్షిద్దాం. ఆయనను గురించి మనం నమ్మే సత్యాలు యిలావున్నాయి.

## యేసు క్రీస్తు నిజంగా మానవుడు

చరిత్రలో ఒక వ్యక్తిగా యేసు జీవించాడు. మొదట శతాబ్దము లేక రెండవ శతాబ్దములో క్రైస్తవ శకము ప్రారంభంలో కొందరు దాని పట్ల సందేహం వ్యక్తపరచారు. వారు నమ్మేదేమనగా శరీరము చెడ్డది.[1] ఈ పాప భూయిష్టమై ఈ శరీరంలో దైవత్వం నిలువదు నివసించదు అందుచేత వారు యేసు నిజముగా మానవుడు కాదు అని అన్నారు కాని ఏదో మనిషి ఆకారంవున్నట్టుగా కనబడుతుందంటే అంటారు.[2]

ఈ వాదాన్ని యిలాంటి ఉద్దేశాన్ని ఎదుర్కోడానికేనన్నట్టు అపొస్తలులు మరియు అదిమ సంఘ సువార్తికులు యేసు దేవుడు మరియు మానవుడు కూడ అని స్పష్టికరించారు, ఆయనకు రక్తమాంసములతో కూడిన శరీరమున్నది. యోహాను యిలా వ్రాస్తున్నాడు, "వాక్యము" ఆదియందు దేవుని యొద్ద యున్నాడు (యోహాను 1:1) "ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14).[3] 1 యోహాను 1:1, 2లో అపొస్తలుడైన యోహాను దాని గురించి సాక్ష్యమిస్తున్నాడు "జీవవాక్యమును గూర్చినది, ఆదినుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కునుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను తండ్రియొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచు, దానిని మీకు తెలియపరచుచున్నాము." పౌలు యిలా అంటున్నాడు,

> … క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల

పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను (ఫిలిప్పీయులకు 2:5-8; హెబ్రీయులకు 2:5-18).

యేసు యొక్క మానవత్వాని దైవత్వాన్ని సువార్తలు నివేదిస్తున్నాయి. అందరి మనుషుల్లాగా ఆయన కూడా ఒక స్త్రీకి జన్మించాడు (గలతీయులకు 4:4) - చరిత్రలో ఒక సమయంలో అది జరిగింది (లూకా 2:1-7). అందరి పిల్లల్లాగా, ఆయన భౌతికంగాను, మానసికంగాను, సామాజికంగాను పెరిగినాడు (లూకా 2:52). ఆయనకూ ఒక వృత్తి వుంది. కుటుంబంలో ఒక సభ్యునిగా జీవించాడు (మార్కు 6:1-4). "ఆయన అందరి మనుషుల్లా ఆయన దప్పిక గొన్నాడు ఆకలిగొన్నాడు"[4] (మత్తయి 4:2; యోహాను 4:6, 7; 19:28). ఆయన అందరి మనుషుల్లాగే ఏడ్చినాడు (యోహాను 11:35); ఆయన కోపపడ్డాడు (మార్కు 3:5); మరియు అనేక సార్లు కలత చెందాడు మరియు ఆందోళనకు గురైనాడు (మార్కు 14:33, 34; 15:34). అందరిలాగే ఆయన కూడా చనిపోయాడు. హెబ్రీ పత్రిక రచయిత ఈ విధంగా అంటున్నాడు, "అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను" (హెబ్రీయులకు 2:17).[5] ఎలాగైనప్పటికి ఆయన కొంత విభిన్నంగా వేరుగా వుంటున్నాడు: ఆయన మానవుడైయుండి పాపం చేయడానికి సహజమైనప్పటికి పాపానికి లోనైయ్యే గుణమున్నప్పటికి ఆయన మాత్రం శోధింపబడినప్పటికి కూడ పాపం చేయలేదు (హెబ్రీయులకు 4:15).

యేసు నిజమైన మానవుడు కాబట్టి ఆయన మనలను కనికరిస్తూ మనకొక ప్రధాన యాజకునిగా పరలోకంలో మనకు పరిచర్య చేయడానికి సమర్థుడైనాడు (హెబ్రీయులకు 2:17, 18; 4:14-16). ఆయన ఒక మానవునిగా జీవిస్తూ మనం "ఆయన అడుగుజాడలో నడవాలని" మనకొక మాదిరిని వుంచియున్నాడు (1 పేతురు 2:21).

## యేసు క్రీస్తు దైవం

యేసు దేవుని కుమారుడు. ఆయన ఈలోకానికి వచ్చినప్పుడు ఆయన దైవత్వంలో మరియు మానవత్వంలో ఉన్నాడు. యేసునందలి విశ్వాసము[6] అనేది క్రైస్తవులను యితరులతో వేరు చేస్తుంది. యేసు అనే వ్యక్తి జీవించాడని ఆయన నజరేతులో పెరిగినాడని, గొప్ప యూదా బోధకుడుగా పేరుగాంచినాడని చివరకు రోమా ప్రభుత్వంద్వారా సిలువ వేయబడినాడనే సత్యాలన్నిటిని కొందరు నమ్మరు. ఎంతో మంది యేసు క్రీస్తు యొక్క మానవత్వాన్ని నమ్మేవారు. కొంతమంది యేసును నమ్మేవారు. యేసు శరీరాకరంలోవున్న దేవుడు అని నమ్ముతారు.

బైబిలు గ్రంథం ప్రేరేపించబడిన దేవుని వాక్కు అని ఎవరైతే ఖచ్చితంగా నమ్ముతారో వారు యేసు దేవుని కుమారుడు అని నమ్ముతారు. యేసు బాప్తిస్మ సమయంలో దేవుడు ఆకాశంనుండి మాట్లాడుతూ యిలా అన్నాడు, "ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు ఈయన యందు నేను ఆనందించుచున్నాను" (మత్తయి 3:17). రూపాంతర పర్వతం మీద కూడ దేవుడు యేసును గూర్చి చెప్పినాడు, "ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు ఈయనయందు నేనానందించుచున్నాను, ఈయన మాటవినుడి" (మత్తయి 17:5).

మార్కు 1:1 "యేసు క్రీస్తు దేవుని కుమారుడని" నిర్ధారించుచున్నది. యోహాను తన

సువార్తను యిలా ముగిస్తాడు,

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను. అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:30, 31; హెబ్రీయులకు 1వ అధ్యాయం చూడు).

యెరూషలేమునుండి గాజాకు ప్రయాణిస్తున్న నపుంసకుడు ఫిలిప్పు బోధవింటూ యిలా స్పందించాడు, "యేసు క్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నాను" అని యుత్తర మిచ్చెను (అపొస్తలుల కార్యములు 8:37).

యేసు దైవత్వంలో ఒక వ్యక్తి అనే సంగతిని కొందరు అంగీకరించరు; ఆయన తాను దేవుని కుమారుడనని ఎప్పుడు చెప్పకోలేదు కదా అంటారు. ఎలాగైతేనేం సువార్తలు మాత్రం యేసు తన దైవత్వాన్ని గురించి చెప్పుకున్నాడు అంటున్నాయి. యోహాను 8:58లో తాను అబ్రాహాముకంటే ముందున్నవాడనని యేసు అన్నాడు. ఆయన దైవం కాబట్టి ఆవిధంగా చెప్పుకొన్నాడు సుమా!

యోహాను 10:32–38, యేసు తాను "దేవుడనని" చెప్పుకుంటూ దైవ దూషణ చేస్తున్నాడని యేసు యొక్క శత్రువులు ఆయనను నిందించారు. *తాను దేవుడను కాదన్న విషయాన్ని యేసు అంగీకరించ లేదు సుమా!* దానికి తోడు తాను దేవుడునని చెప్పుకోవడానికి ఉన్నా హక్కును సృష్టంచేస్తూ "తండ్రి నాయందును, నేను తండ్రియందును వున్నాము" అని అన్నాడు.

యేసు యిలా చెప్పాడు, "కాగా మీ పాపములలోనేయుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయనని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని వారితో చెప్పెను." యోహాను 8:24 ఒక రకమైన బైబిలు ప్రచురణలో ఆయన "He" అనే పదం ప్రత్యేకంగా వ్రాయబడివున్నది ఇంగ్లీష బైబిల్లో He అని ప్రస్తావించడంలో యేసు యొక్క ప్రత్యేకతను తెలియజేయాలనే తర్జుమా చేయువారు అలా చేశారు. యేసు యిలా అన్నాడు "నేనెవరినో మీరు నమ్మనట్లయితే మీరు మీ పాపములో మరణిస్తారు" ఇక్కడ "నేను" అనే మాట గ్రీకు భాషలో (Gk.: *ego eimi*). అని వుండే ఈ మాట నేను వున్నవాడును "I AM" (నిర్గమకాండము 3:14)లో వున్న రీతిగా దేవుడు విను వారికి ఈ నిశ్చయతను సృష్టిచేసి యున్నాడు. యోహాను 8:24లో యేసు ఏ మాటలు వాడినాడో అదే మాటలు సెప్టుజంట్ తర్జుమాకర్తలు వాడినారు. యేసు యొక్క అనేక మాటలు వింటున్న యూదా శ్రోతలు యేసు తాను దేవుడనని చెప్పుకొనుచున్నాడని వెంటనే గ్రహించగల్గినారు.

యేసు దేవుని కుమారుడు అనే దాని పర్యవసానమేమనగా ఆయన దేవుని గుణ లక్షణాల్లో[7] పాలుపంపులు పొందుచున్నాడని వాస్తవం. యేసు దేవుని కుమారుడని నమ్మకమనేది రక్షణకు ఎంతో ప్రాముఖ్యమైనదైయున్నది (యెహాను 3:16; 5:24; 8:24; అపొస్తలుల కార్యములు 8:36, 37; 16:30–34; రోమీయులకు 10:9, 10). ఇది పేతురు "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని ఒప్పుకున్నట్లు వుంటుంది (మత్తయి 16:16). మనం కూడ రక్షించబడాలంటె యేసు దేవుని కుమారుడని నమ్మాలి.[8]

## యేసు క్రీస్తు అప్పుడు యిప్పుడు కూడా మెస్సీయయైయున్నాడు

యేసు రానైయున్న రాజు. యూదులు మెస్సీయా కోసం వందలాది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు ("అభిషేకింపబడిన" వానిని).[9] యేసు మెస్సీయా అంటూ ప్రవచింపబడిన అనేక ప్రవచనాలు నెరవేర్చేలా భూమికి వచ్చియున్నాడు:

- ఆయన మోషేవలే ప్రవక్తలా వచ్చియున్నాడు (ద్వితీయోపదేశకాండము 18:18, 19; అపొస్తలుల కార్యములు 3:21–24).
- ఆయన దావీదు సింహాసనం మీద రాజుగా కూర్చోడానికి వచ్చియున్నాడు (2 సమూయేలు 7:12, 13, 16; కీర్తనలు 89:3, 4, 26–29; లూకా 1:31–33).
- ఆయన ఆశ్చర్యకరునిగా, ఆలోచన కర్తగా, బలవంతుడైన దేవునిగా నీతి న్యాయాలతో పరిపాలించువానిగా వచ్చాడు (యెషయా 9:6, 7).
- ఆయన నీతియను చిగురుగా దావీదు వంశం నుండి దిగివచ్చాడు మరియు రాజుగా పరిపాలిస్తాడు (యిర్మీయా 23:5, 6).
- ఆయన ఇశ్రాయేలులో పరిపాలించడానికి బేత్లెహేములో జన్మిస్తాడు (మీకా 5:2).

యేసు ఈలోకంలో పరిచర్య చేయునప్పుడు యూదులు ఎదురుచూస్తున్న మెస్సీయా తానేనని చెప్పకున్నాడు బావి నొద్ద సమరయ స్త్రీతో సంభాషణ కూడ ఎంతో ప్రాముఖ్యమైనది. "ఆ స్త్రీ ఆయనతో – క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని చెప్పగా యేసు – నీతో మాటలాడుచున్న నేనే ఆయనని ఆమెతో చెప్పెను" (యోహాను 4:25, 26). "ప్రధాన యాజకుడు – పరమాత్ముని కుమారుడవైన క్రీస్తువు నీవేనా … ?" యేసు – "నేనే" (మార్కు 14:61, 62). పిలాతు అడిగినప్పుడు, యూదుల రాజవు నీవేనా? ఆయన "నీవన్నట్టే" (మార్కు 15:2) అని చెప్పినాడు. యేసు పరలోకమునకు ఆరోహణమైనప్పుడు పేతురు యిలా ప్రకటించాడు, "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను" (అపొస్తలుల కార్యములు 2:36). క్రీస్తుగా గాని లేదా మెస్సీయాగా గాని యేసు దేవుని యొక్క విమోచనా ప్రణాళికను యూదా జనాంగంద్వారా నెరవేర్చియున్నాడు.

## యేసు క్రీస్తు అప్పుడు యిప్పుడు ప్రభువైయున్నాడు

యేసును దేవుడు క్రీస్తుగాను మరియు "ప్రభువు"గాను చేశాడని పేతురు అన్నాడు (అపొస్తలుల కార్యములు 2:36).[10] ప్రభువుగా ఆయన మన యజమానుడు, పరిపాలకుడు మరియు రాజు. వాస్తవానికి ఆయన "సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నాడు" (1 తిమోతి 6:15).[11] ఆయనకు – "పరలోమందును భూమిమీదను సర్వాధికారము ఇయ్యబడియున్నది" (మత్తయి 28:18). సిలువ నొద్ద కూడా **"ఇతడు యూదుల రాజైన యేసు"** అని ఆయనమీద మోపబడిన నేరము వ్రాసి ఆయన తలకు పైగా ఉంచిరి (మత్తయి 27:37). "మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి" (1 పేతురు 3:15) అని క్రైస్తవులకు చెప్పిబడింది.

పాతనిబంధనలో దేవునియొక్క వ్యక్తిగత నామము “యెహోవా” (“యెహోవా”; KJV). సెప్టజంటు ప్రచురణలో “Yahweh” అనే పదమునకు గ్రీకులో *kurios*, అనే పదము వాడబడింది, దానికి అర్థం “ప్రభువు” (Gk.: *kurios*), అని. కొత్త నిబంధన కాలంలో యేసును “ప్రభువు”అని పిలవడం ప్రజలు విన్నప్పుడు వారు ఆయనను సృష్టిని సమస్తాన్ని చేసిన నిర్మాణకుడగు యెహోవాతో సమానంగా ఎంచారు.

ఈ రోజున, ప్రజలు వారి రక్షణ నిమిత్తమై యేసును వారి ప్రభువుగా అంగీకరించవలసియున్నది (రోమీయులకు 10:9, 10). చివరిలో అందరూ ఆయనను ప్రభువుగా ఒప్పుకోవాలి, కాని కొంతమందికి అవకాశం దాటిపోతుంది సుమా! (ఫిలిప్పీయులకు 2:11). క్రీస్తును వారి ప్రభువుగా వారి యజమానిగా అంగీకరించి ఆయనకు మ్రొక్కి అనుదినం ఆయన చిత్తాన్ని వారి జీవితాల్లో నెరవేర్చుకోవాలనే తాపత్రయంగల వారివలె ఉండుట ముఖ్యం. “నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక ప్రభువా ప్రభువా, అని నన్ను పిలుచుట ఎందుకు?” (లూకా 6:46; మత్తయి 7:21 చూడుము) అని యేసు చెప్పిన వారివలె ఉండకూడదు.

## యేసు క్రీస్తు అప్పుడు, ఇప్పుడు, రక్షకుడైయున్నాడు

“యేసు” అనగా “రక్షకుడు.” మన ప్రభువుకు ఈ పేరు ఎందుకివ్వబడిందంటే, “ఆయన తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును” (మత్తయి 1:21). ఆయనిలా చెప్పియున్నాడు “నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని చెప్పెను” (లూకా 19:10[12]). ఆయనొక్కడు మాత్రమే రక్షకుడై యున్నాడు. “నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు” (యోహాను 14:6). ఆయనను గురించి యిలా వ్రాయబడివుంది, “మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను” (అపొస్తలుల కార్యములు 4:12).

ఒక వ్యక్తి రక్షింపబడడం, అది కూడ యేసు క్రీస్తు ద్వారా మాత్రమే అన్న భావన చాలా ఉచిత భావంగా యున్నది. అది కూడ ప్రపంచంలోని 30% మాత్రం క్రైస్తవులున్నారు అంటే, ఏది ఎలావున్నా సరే, బైబిలు దేవుని వాక్యం అని విశ్వసించిన మనం దానిని తప్పక అంగీకరించవలసిందే, ఈ రోజున ఒకరు రక్షింపబడాలి అంటే యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచకుండ రక్షింపబడనేరం అని ప్రకటించాలి.

## అప్పటికి, యిప్పటికి, యేసు క్రీస్తే మన బల్యర్పణ

యేసు “ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల” (యోహాను 1:29). “క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్క సారే అర్పింపబడి” (హెబ్రీయులకు 9:28), “ఆయన తన్ను తాను అర్పించు కొన్నాడు” (హెబ్రీయులకు 7:27). పాపాల ప్రాయశ్చిత్తార్థమై ఆయన సిలువ మరణము మరియు ఆయన చిందించిన రక్తము ద్వారా ప్రజలు వారి పాపాలను కడిగి వేసుకొగలరు (ఎఫెసీయులకు 1:7; ప్రకటన 1:5; 7:14).

## యేసు క్రీస్తు నిత్యము తండ్రితోకూడ పరలోకంలో యున్నాడు

యేసు ఒక నిత్యత్వపు వ్యక్తి, ఆయన ఈ భూమిమీద జీవించక పూర్వము ఆయన తండ్రితో పరలోకంలో యున్నాడు – సృష్టి నిర్మాణ సమయంలో సైతం. ఇలా వ్రాయబడివుంది.

> ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవునియొద్ద వుండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు (యోహాను 1:1–3).

యోహాను యిలా ప్రకటిస్తున్నాడు, "ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను" (యోహాను 1:14). ఒకసారి యేసుక్రీస్తు దేవదూతలకంటే కొంచెము తక్కువవానిగా చేయబడినాడు "దేవదూతలకంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసితివి" (హెబ్రీయులకు 2:7, 9). భూమి మీద తన పరిచర్యముగిసే సమయంలో యేసు క్రీస్తు తన శిష్యులతో యిలా చెప్పినాడు, "తండ్రియొద్ద నుండి బయలుదేరి, లోకమునకు వచ్చియున్నాను; మరియు లోకమును విడిచి తండ్రియొద్దకు వెళ్లుచున్నానని వారితో చెప్పెను" (యోహాను 16:28).

ఆయన మనకోసం పరిపూర్ణ బలియాగమైన తర్వాత యేసు పరలోకమున కేతించినాడు. ఇప్పుడాయన తన తండ్రి కుడిపార్శ్వమున కూర్చొనియున్నాడు (హెబ్రీయులకు 10:12).[13] ఆయన క్రైస్తవులకు ఒక ప్రధాన యాజకునిగా మరియు మధ్యవర్తిగా పనిచేస్తున్నాడు (హెబ్రీయులకు 2:17, 18; 4:14–16; 8:1). సమయమాసన్నమైనప్పుడు ఆయన తిరిగి వచ్చి తనవారిని తీసుదికొని వెళ్లి వారితో సదాకాలం జీవిస్తాడు (యోహాను 14:3; 1 థెస్సలొనీకయులకు 5:9, 10; 2 తిమోతి 2:10, 11 చూడుము).

## ముగింపు

"క్రీస్తునుగూర్చి మీకేమి తోచుచున్నది, ఆయన ఎవని కుమారుడని అడిగెను?" (మత్తయి 22:42). ఈ ప్రశ్న ఏదో మన చదువులకు సంబంధించినది కాదు. నీవు ఎక్కడ జీవిస్తావో నీ నిత్యత్వాన్ని ఎక్కడ గడుపుతావో అన్న విషయాన్ని దీనికి మీరిచ్చే జవాబు నిర్ధారిస్తుంది. క్రీస్తు మీ కొరకు సిద్ధపాటు చేసిన నిత్య పరలోకాన్ని పొందాలనే నిరీక్షణ నీకు కావలంటే (యోహాను 14:1–3), ఆయన దేవుని కుమారుడని విశ్వసించవలెను సుమా!

నీవు గనుక క్రైస్తవుడవై నట్టయితే మరియు క్రీస్తునందు విధేయతతో విశ్వాసముంచినట్టయితే నీ ప్రవర్తన కూడా అదేమాదిరిగా యుండాలి. క్రీస్తునందు నిజముగా నమ్మికయుంచిన వారు లూకా 9:23లోని ప్రభువు మాటలకు విధేయత చూపుతారు: "మరియు ఆయన అందరితో ఇట్లనెను ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను." ప్రతి విషయంలో ఆయన చిత్తాన్ని చేయడానికి మనము సంసిద్ధులమై యుండాలి సుమా!

---

సూచనలు

[1]జ్ఞాన తత్వవాదం అనే ఒక పెద్ద సిద్ధాంతం శరీరమంతా దుష్టమైనది అని చెబుతుంది, ఈ తప్పుబోధ ఆది సంఘాన్ని మభ్యపెట్టింది. [2]Docetism అనే సిద్ధాంతం ఇది "అలావుంది" అనే అర్థమిచ్చే గ్రీకు పదం (*dokeoē*) నుండి వచ్చింది. [3]వాక్యం

శరీరధారి ఆయెను అనే సిద్ధాంతమును క్రీస్తు “అవతరించుట” అని అంటారు. [4]Jim Smeal, *Study Guide for DC 301V, Systematic Christian Doctrine Videotape Course* (Florence, Ala: Heritage Christian University, n.d.), 79. [5]1 తిమోతి 2:5 యిలా అంటుంది, “దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు.” ముప్పై సంవత్సరములకు ముందే క్రీస్తు ఆరోహణమైనప్పటికి క్రీస్తును మానవుడని పౌలు మాట్లాడినాడు. [6]యేసు దేవుని కుమారుడని చెప్పుకొన్నట్టే ఆయన దేవుని కుమారుడని నమ్ముటకు గల *కారణములను* ఈ పాఠములో చూచుట లేదు కానీ, ఆయన దైవమని బైబిలు బోధిస్తున్న విషయాన్ని చదువుతున్నాము. తగినంత కారణాలు ఉన్నాయి. అధనపు పఠనానికి, see Hugo McCord, “The Inspiration & Authority of the Bible,” *Truth for Today* (April 2000), and Hugo McCord, “Jesus Christ, the Divine Son of God,” *Truth for Today* (May 2000) available online at www.biblecourses.com. [7]భూమీద ఉన్న దినాలలో, దైవమైన క్రీస్తు దైవత్వపు హక్కులను ఆయన వదలుకున్నాడు (ఫిలిప్పీయులకు 2:6, 7) – ఉదాహరణకు సర్వాంతర్యామీగా, ప్రతిచోట, ప్రతి సమయములో ఉండుటను వదలుకున్నాడు. కొన్ని దైవీక లక్షణాలను కలిగి ఉన్నాడు, ఆయన దైవశక్తి, దైవజ్ఞానం కావున ఆయన భూమిమీద ఉన్నప్పుడు దైవమై ఉన్నాడు. దేవుడైయున్న వాక్యంగా, దైవత్వంలోని రెండవ వ్యక్తిగా ఉన్నాడు. [8]మన విశ్వాస ఒప్పుకోలు యొక్క ప్రాముఖ్యత కొరకు మత్తయి 10:32, 33; రోమీయులకు 10:9, 10 చూడు. [9]“మెస్సీయా” అనే పదము *mashiach* అనే హీబ్రూ పదంనుండి వచ్చింది, “అభిశక్తుడు” అని అక్షరార్థం, క్రీస్తు అని. పాత నిబంధన కాలము ప్రవక్తలు, రాజులు, యాజకులను అభిషేకిస్తారు. “యేసు” అనేది వ్యక్తిగతమైన పేరు, క్రీస్తు అనేది ఆయన పనిని చూచిస్తుంది. యేసు అను (అపొస్తలుల కార్యములు 13:6) పేరుగలవారినుండి ప్రత్యేకించి గుర్తించుటకు ఆయన వ్యక్తిగత పేరును (యేసు క్రీస్తు లేక క్రీస్తు యేసు) ఉపయోగించారు. [10]క్రొత్త నిబంధనలో గ్రీకుపదం (Gk.: *kurios*) “ప్రభువులకుష” లేక “యజమానులకు” లేక “అధికారులకు” (మత్తయి 18:25 చూడు) – అన్వయించారు. (నేడుకూడ అదే రూపంలో ఉపయోగించారు) “ప్రభువు” అనేది దేవునికి, క్రీస్తుకి అన్వయించారు. దేవుడు సమస్తముపై సర్వాధికారి.

[11]“రాజులకు రాజు” అనగా “మహారాజని,” “ప్రభువులకు ప్రభువు” అనగా “మహా ప్రభువు” అని. [12]లూకా 2:11; యోహాను 4:42; అపొస్తలుల కార్యములు 5:31; 13:23; తీతు 1:4; 1 యోహాను 4:14 చూడుము. [13]1 తిమోతి 2:5; హెబ్రీయులకు 1:3, 13; 12:2; ఎఫెసీయులకు 1:19, 20; కొలొస్సయులకు 3:1; 1 పేతురు 3:22 చూడుము.